

తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

నల్లగొండ - సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

NALGONDA-SURYAPET
YADADRI BHUVANAGIRI

మంగళవారం, 22 అక్టోబర్ 2024


## ప్రజావాణికి 94 దరఖాస్తులు

- అర్జీలను వెంటనే పరిష్కరించాలి
- ట్రై సైకిళ్ళ పంపిణి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

సూర్యాపేట కలెక్టరేట్,అక్టోబర్ 21(ప్రజాజ్యోతి): ప్రజావాణి లో వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బంది పడకుండా సాధ్యమైనంత త్వరగా ప్రజావాణి సమస్యలను త్వరిగతిన పరిష్కరించాలని అధికారులకు మిగతా 2లో..



# ఘనంగా పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం



- సమాజాన్ని శాంతియు-తంగా ఉంచడంలో పోలీసుల పాత్ర మరువలేనిది
- అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం
- ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా 25వేల ఆర్థిక సాయం
- అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ అక్టోబర్ 21(ప్రజా జ్యోతి) సమాజాన్ని శాంతియుతంగా ఉంచడంలో పోలీసుల పాత్ర మరువలేనిదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.ఏ స్వార్థం లేకుండా సమాజం కోసం ప్రాణాలర్పించడానికైనా వెనకాడని సేవకుడు పోలీసు అని ఆయన కొనియాడారు.సోమవారం నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన పోలీసు అమర వీరుల సంస్మరణ(పోలీస్ ఫ్లాగ్ డే) దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం,సమాజ సేవ కోసం అమరులైన మిగతా 3లో..

## 10 రోజుల్లో బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టులో నీళ్లు

- 24 నెలల్లో ఎస్ఎల్ బిసీ సోరంగాన్ని పూర్తి చేయాలన్నది తమ లక్ష్యం
- ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం
- నియోజకవర్గానికి 4వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- త్వరలో స్వయం సహాయక మహిళా సంఘాలకు రుణాలు
- అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ అక్టోబర్ 21( ప్రజా జ్యోతి) రాబోయే పది రోజుల్లో బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టుల్లో నీళ్లు నింపి కాలువల ద్వారా చెరువులు నింపేందుకు మిగతా 3లో..



## యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగాల కల్పన ప్రక్రియ షురూ..

### తొలి విడతగా 133 కుటుంబాలకు, రెండో విడత లో మిగిలిన నిర్వాసితుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం

- విద్యార్హత ప్రామాణికంగా ఉద్యోగాలలో ప్రాధాన్యత
- నేటి నుంచి వారం రోజుల లోపు దరఖాస్తుల స్వీకరణ గడువు
- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి




మిర్యాలగూడ,అక్టోబర్ 21, ( ప్రజాజ్యోతి ): రాష్ట్రమంతటికి వెలుగులు నింపేందుకు.. తమ ఇల్లు, విలువైన భూములు ధారా దత్తం చేసిన త్యాగం వారిదైతే.. ఇచ్చిన మాట ప్రకారం వారికి కొలువులు కల్పించేందుకు... అధికార మిగతా 2లో..

## బాల సదనంలో మైనర్ విద్యార్థిని పై లైంగిక దాడికి పాల్పడిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

- 14వ తేదీన జరిగిన సంఘటన పై అధికారులంతా అంత గప్‌చుప్
- విషయాన్నీ బయటికి తెలియకుండ జాగ్రత్త పడ్డ అధికారులు
- డీసిపీఓ,సి,డబ్ల్యూ సి చైర్మన్,సూపరింటెండెంట్ లపై కేసు నమోదు చేయాలి
- బాలికను ప్రభుత్వపరంగా ఆదుకోవాలి

భువనగిరి,అక్టోబర్ 21(ప్రజాజ్యోతి) అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలికల రక్షణ కోసం మిగతా 2లో..

## ఓటర్ జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి

2 లో

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

# ఇష్టారాజ్యంగా కరెంటు కోతలు...?

## పట్టించుకోని విద్యుత్ అధికారులు..?

- స్థానికులు అధికారులకు ఫోన్ చేస్తే ఎత్తడం లేదు అంటూ ఆరోపణలు.
- కరెంటు కోతలకు కారణమేమిటి..?
- గతంలో లేని కోతలు ఇప్పుడెందుకు..?

మఠంపల్లి అక్టోబర్ 21 ప్రజా జ్యోతి సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో ఇష్టారాజ్యంగా కరెంటు కోతలు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్న విద్యుత్ అధికారులు ఫోన్ చేస్తే నిర్లక్ష్యం సమాధానం చెబుతున్నారని వాపోతున్న గ్రామ ప్రజలు ఏ కారణం వల్ల రోజుకు ఎనిమిది నుండి తొమ్మిది సార్లు ఎందుకు కరెంటు కట్ చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్న షాప్ యాజమాన్లు కరెంటు లేకపోతే మా వ్యాపారం ఎలా కొనసాగుతుంది.వేలకు వేలు రెంటు ఎలా కట్టాలి గతంలో లేని కరెంటు ఇబ్బందులు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయి. మిగతా 2లో..



## ఓటర్ జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)

హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లా కలెక్టర్ లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జండగే,స్థానిక సంస్థలఅదనపు కలెక్టర్ గంగాధర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ బెన్



షాలోమ్ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలని అన్నారు. అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ 2024-25 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని అన్నారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. యువ ఓటర్ల నమోదు తో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదల కుండా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి రెవెన్యూ డివిజన్ అధికారి అమరేందర్, ఎలక్షన్ సెల్ సూపర్డెంటెంట్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 94 దరఖాస్తులు

మొదటిపేజీ తరువాయి..

సూచించారు. మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు తమ మండలంలో కొనుగోలు కేంద్రాలను నిరంతరం ఆకస్మిక తనిఖీ లు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఆశ కార్యకర్తలు రోజు వారి కార్యక్రమ వివరాలను నమోదు చేసుకొనుటకు ఆశ కార్యకర దినచర్య రికార్డ్ లను కలెక్టర్ ఆశ కార్యకర్తలకు అందజేశారు. అనంతరం మోతే కి చెందిన రేణుక,గుర్కచర్ల కి చెందిన నర్సయ్య,చంద్రయ్య,చివ్వేంల మండలం ఖాదర్ లకి వికలాంగుల ట్రై సైకిళ్ళు పంపిణి చేశారు. నేటి ప్రజావాణిలో భూ సమస్యలకి సంబందించి 37 దరఖాస్తులు,డి ఆర్ డి ఎ 25,పంచాయతీ రాజ్ శాఖ కి సంబంధించి 7 దరఖాస్తులు,జిల్లా సంక్షేమ శాఖ కి సంబందించి 5 దరఖాస్తులు,ఇతర శాఖ లకి సంబందించి 20 దరఖాస్తులు,మొత్తం 94 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సి పి ఓ కిషన్,డి పి ఓ నారాయణ రెడ్డి,డి ఎ ఓ శ్రీధర్ రెడ్డి,డి యం హెచ్ ఓ కోటాచలం,డి డబ్ల్యూ ఓ నరసింహ రావు,సంక్షేమ అధికారులు శంకర్,లత,అనసూయ,జగదీశ్వర్ రెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,సూపరిటీడెంట్ లు పద్మారావు,సాయి గౌడ్,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాల సదనంలో మైనర్ విద్యార్థిని పై లైంగిక దాడికి పాల్పడిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో బాలిక పై జరిగిన లైంగిక దాడి పై సమగ్ర విచారణ జరిపి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే కు బాలల హక్కుల పరిరక్షణ వేదిక,హ్యూమన్ రైట్స్ కమిషన్,ఏ ఐ ఎస్ ఎఫ్ ల ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలల



హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ నేషనల్ హ్యూమన్ రైట్స్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ మాట్లాడుతూ సాయంత్రం,6 గంటల తర్వాత బాలసదనం లోనికి మగవారికి ప్రవేశం లేకున్నా,సాయంత్రం 7 గంటలకు అవగాహన సదస్సు ఎలా,ఏర్పాటు చేసారని ఆయన ప్రశ్నించారు. అదే రోజు రాత్రి 8 గంటలకు అమ్మాయి, తనపై జరిగిన లైంగిక దాడి గురించి చెప్పగా,బాలసదనం సూపరింటెండెంట్ లలిత,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ అసిస్టెంట్ కు చెప్పగా విషయాన్ని దాటవేస్తూ అటెండర్ వెంకట్ రెడ్డి మంచి వాడని,అమ్మాయి అబద్దం చెబుతుందని మభ్యపెట్టి వెళ్ళినట్టు సూపరింటెండెంట్ లలిత తెలిపారని వెంకటేష్ అన్నారు. ఆ తర్వాత విషయాన్ని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కు,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూపరిం టెండెంట్ కు,డీసీపీఓ కు సమాచారం ఇచ్చినట్టు ఆమె తెలిపారని వెంకటేష్ అన్నారు. అదే రోజు సంఘటనపై పోలీసులకు పిర్యాదు చేయాల్సిన అధికారులు విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారో అర్థం కావడం లేదన్నారు. బాలికకు జరిగిన అన్యాయాన్ని దాచిపెట్టి అమ్మయిని ఉద్దేశపూర్వకంగా వేరే ప్రాంతానికి తరలించడం వల్ల,బాలల హక్కులకు భంగం కలిగించినందుకు బాలసదనం సూపరింటెండెంట్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్,మరియు డిసిపీఓ లపై ఫోక్సో చట్టం సెక్షన్ 19, 20 ప్రకారం కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అటెండర్ వెంకట్ రెడ్డి పై ఫోక్సో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత బాలికను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలి వారు కోరారు. జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో నేషనల్ హ్యూమన్ రైట్స్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్, నాయకులు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.




### యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు

## ఉద్యోగాల కల్పన ప్రక్రియ షురూ..



మొదటిపేజీ తరువాయి..

యంత్రాంగం సమాయత్తమయ్యింది. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామం లో 4వేల మెగావాట్ల సామర్థ్యం గల యాదాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న సమయంలో భూములు, ఇండ్లు, కోల్పోయిన నిర్వాసితులకు పరిహారంతో పాటు, ప్రతి ఇంటికి ఓ ఉద్యోగం ఇస్తామని అప్పటి అధికార యంత్రాంగం హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే పరిహారం అందజేయడం జరిగగా, నిర్వాసితుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగాలు కల్పించే ప్రక్రియ చేపట్టినట్లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి తెలిపారు. సోమవారం తన కార్యాలయ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం భూసేకరణ సమయంలో మోదుగులకుంట, కపురా తండ కు చెందిన 169 కుటుంబాలు భూముల తోపాటు ఇండ్లు కోల్పోయారని, ఆ రెండు గ్రామాలు పూర్తిగా ఖాళీ చేయాల్సిన పరిస్థితి జరిగిందన్నారు. వారందరికీ ఇప్పటికే పరిహారం అందజేయడంతో పాటు,రిహాబిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి తరలించడం జరిగిందన్నారు. ఉద్యోగ అవకాశం కల్పించే విషయంలో తొలి విడతగా 133 కుటుంబాల నుంచి ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. కుటుంబ సభ్యులందరూ కుటుంబంలోని ఉద్యోగం చేయాల్సిన వారి పేరును ఏకాభిప్రాయంతో ఆమోదిస్తూ అంగీకార పత్రం తో పాటు, విద్యార్హతల ధ్రువీకరణ పత్రాలను ఈ నెల 22 నుంచి వారం రోజులపాటు దామరచర్ల మండల తహసిల్దార్ కు అందజేయాలని తెలిపారు. విద్యార్హతలను బట్టి యాదాద్రి పవర్ ప్లాంట్ అధికారులు ఉద్యోగ అవకాశం కల్పిస్తారని సబ్ కలెక్టర్ తెలిపారు. ఇండ్లు కోల్పోయిన మిగిలిన నిర్వాసితులకు రెండో విడత ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని, వారందరూ ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని సబ్ కలెక్టర్ తెలిపారు. తదుపరి భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారని ఆయన వివరించారు. సమావేశంలో యాదాద్రి పవర్ ప్లాంట్ ఈఈ జయరాంరెడ్డి, మిర్యాలగూడ,దామరచర్ల మండలాల తహసిల్దార్లు హరిబాబు, జవహర్ లాల్, కార్యాలయ డిపిఓ శ్రీనివాస్ శర్మ ఉన్నారు.

## ఇష్టారాజ్యంగా కరెంటు కోతలు...?



మొదటిపేజీ తరువాయి..

చీటికిమాటికి ఎందుకు కరెంటు తీస్తున్నారు అంటూ వాపోతున్న చిన్నపాటి వ్యాపారులు. ఉదయం,సాయంత్రం,రాత్రి, అని తేడా లేకుండా ఇష్టారాజంగా కరెంటు పోతుందని కనీసం ఫోన్ చేస్తే సమాధానం ఉండదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఇలా కరెంటు కోతలు లేవు ఇప్పుడు ఎందుకిలా కరెంటు తీస్తున్నారు. మండల హెడ్ క్వార్టర్ లోనే కరెంటు పోతే చిన్నపాటి గ్రామాల పరిస్థితి ఏమిటి వాతావరణ కూడా సహకరించగా ఎండలు విపరీతంగా వస్తున్నాయి ఇలా చీటికిమాటికి కరెంటు తీస్తే చిన్న పిల్లలు,ముసలి వాళ్ళ పరిస్థితి ఏమిటని అధికారులకు ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేసి సమాధానం చెప్పే స్థితిలో లేరని ఎత్తినా కూడా నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని షాప్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గం చేయాలని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై తప్పక చర్యలు తీసుకోవాలని జిల్లా కరెంటు అధికారులకు కోరుతున్నారు.

## కందాల లింగారెడ్డి కి నివాళులర్పించిన వేముల వీరేశం

నార్కట్ పల్లి అక్టోబర్ 21( ప్రజా జ్యోతి)

నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండల పరిధిలోని బెండల పహాడ్ గ్రామానికి చెందిన కందాల లింగారెడ్డి అనారోగ్య కారణంతో మృతి చెందగా వారి చిత్రపటానికి నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

గరిడేపల్లి అక్టోబర్ 21(ప్రజా జ్యోతి):

విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని,వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివని ఎస్ఐ చలికంటి నరేష్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పోలీస్ స్టేషన్ నందు ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సు శాంతి భద్రతలే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా పోలీసులు తమ ప్రాణాలొడ్డి విధులు నిర్వహిస్తున్నారని,పోలీసులకు ప్రజల సహకారం చాలా అవసరం అన్నారు. పోలీసులు పడుతున్న కష్టాన్ని శ్రమను గుర్తిస్తే వారికి అదే సంతోషం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.



## ధరణి అక్రమాలపై దృష్టి సారించిన అధికారులు

**అప్పటి అధికార పార్టీ నాయకులతో మిలాఖాత్ అయ్యి 10కోట్ల విలువైన సీలింగ్ భూములు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన అప్పటి అధికారులు అన్యాక్రాంతమైన 23 ఎకరాల సీలింగ్ భూములను తిరిగి స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు**

మిర్యాలగూడ, అక్టోబర్ 21,( ప్రజాజ్యోతి ): గత ప్రభుత్వ హయాంలో ధరణిలో జరిగిన అక్రమాలపై అధికారులు దృష్టి సారించారు. విలువైన భూములు కాజేసేందుకు ధరణిలో నమోదు చేయించుకొని పట్టాలు పొందిన వారి




వివరాలను వెలికితీస్తున్నారు. తాజాగా దామరచర్ల మండలం తాళ్ల వీరప్ప గూడెం వీర్లపాలెం మధ్యన యాదాద్రి పవర్ ప్లాంట్ కు అత్యంత సమీపంలో వున్న కొత్తపల్లి గ్రామ రెవెన్యూ శివారులో 23.37 ఎకరాల సీలింగ్ భూమి పై ఉన్న పట్టాను రద్దు చేసి స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ భూముల విలువ బహిరంగ మార్కెట్లో సుమారు 10 కోట్లు ఉంటుందని భావిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తహసిల్దార్ జవహర్లాల్ వివరాలను వెల్లడించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కు సమీపంలో తాళ్ల వీరప్ప గూడెం వద్ద సర్వే నెంబర్ 66 లో 15.08 ఎకరాలు, సర్వే నెంబర్ 67 నందు 8.29 ఎకరాలు మొత్తం 23.37 ఎకరాల భూమి బేబీ శెట్టి శేషమ్మ పేరుతో ఉండగా 1997లో సీలింగ్ యాక్ట్ ప్రకారం పట్టే దారి నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఈ భూమిపై నిబంధనలకు విరుద్ధంగా పట్టాలు పొందినట్లు ఇటీవల జిల్లా కలెక్టర్కు ఫిర్యాదులు అందడంతో విచారణ జరిపారు. ధరణిలో పేర్లను నమోదు చేసి సర్వే నెంబర్ 67 లో 8.28 ఎకరాలు, 66 లో 12.39 ఎకరాలకు పట్టాలు పొందినట్లు గుర్తించారు. ఈ భూములపై అంబటి రామాంజనేయులు ఆరు ఎకరాలు, వింజం ముసలయ్య 5.29 ఎకరాలు, సాదినేని శ్రీనివాసరావు 2.25 ఎకరాలు, రాయి కింది దివ్య 3 ఎకరాలు, నాలావత్ కమిలి 3 ఎకరాలు, ఇండియన్ సిమెంట్స్ 1ఎకరం పట్టా పొందారు. ఈ పట్టాలను రద్దు చేస్తున్నామని, భూములను స్వాధీనం చేసుకున్నట్లు తాహాసిల్దార్ వెల్లడించారు. కాగా ఈ రెవిన్యూ గ్రామ పరిధిలో వివిధ సర్వే నెంబర్లలో 120 ఎకరాల సీలింగ్ భూమి ఉంది. ధరణి అమలు కాగానే పలువురు అక్రమంగా పట్టాలు పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటన్నిటిపై కూడా సమగ్ర విచారణ జరుగుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## 10 రోజుల్లో బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టులో నీళ్లు

మొదటిపేజీ తరువాయి..

నిధులు మంజూరు చేయించినట్లు రాష్ట్ర రోడ్లు,భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.సోమవారం అయన జిల్లా, నల్గొండ గ్రామీణ మండలం ఖాజీరామారంలో 20 లక్షల రూపాయల ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.అంతేకాక గ్రామంలో నిర్మించనున్న ఎల్లమ్మ దేవాలయానికి శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గతంలో ఖాజీరామారం గ్రామానికి బిటి రహదారి వేయించానని ,సబ్ స్టేషన్ నిర్మించామని,ఇటీవల డి-39 కాలువ ను ప్రత్యేకంగా మిషన్లు ఏర్పాటు చేసి శుభ్రం చేయించినట్లు చెప్పారు.ఖాజీరామారం గ్రామంలో గత పది సంవత్సరాల్లో ఒక ఇల్లు కూడా కట్టలేదని మంత్రి పేర్కొంటూ, ఖాజీరామారం గ్రామానికి 50 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.ఒక్కొక్కటి 5 లక్షలు రూపాయలతో నిర్మించడం జరుగుతుందని,తన నియోజకవర్గానికి 4వేల ఇండ్లు మంజూరైనట్లు వెల్లడించారు.ఇల్లు లేని నిరుపేద ఉండకూడదు అన్నది తమ ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.20 లక్షల రూపాయలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి మరో 20 లక్షల రూపాయలను తన ఎమ్మెల్యే నిధులనుండి మంజూరు చేస్తున్నానని,పై అంతస్తు నిర్మాణం చేయిస్తామని,ఇందులో స్వయం సహాయక మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించుకునేందుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు.త్వరలోనే స్వయం సహాయక మహిళా సంఘా లకు రుణాలు సైతం ఇవనున్నట్లు మంత్రి వెల్లడించారు.గత ప్రభుత్వం ఎస్ఎల్బీసీ సొరంగం పనులను ముట్టుకోలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేసామని,24 నెలల్లో ఎస్ఎల్ బిసీ సొరంగాన్ని పూర్తి చేయాలని తమ లక్ష్యం అని మంత్రి తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రం భూమి చదును కోసం అవసరమైతే 5 నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు.ఖాజీరామారం రహదారికి మరో కోట్ బీటీ వేయిస్తామన్నారు.కోటి రూపాయలతో పావురాల గూడెం కు రహదారి మంజూరు చేయడం జరిగిందని,పంచాయతీ రాజ్ రోడ్లకు పంచాయతీరాజ్ మంత్రి తో మాట్లాడి15 కోట్ల రూపాయలు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. పాఠశాలకు నెలరోజుల్లో మరమ్మతులు చేపట్టాలని పాఠశాలను మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దుతామని చెప్పారు.గ్రామానికి అంబేద్కర్ విగ్రహాన్ని మంజూరు చేస్తున్నట్లు చెప్పారు.గ్రామ మాజీ సర్పంచ్ షబ్బీర్ బాబా మాట్లాడుతూ గ్రామానికి రోడ్డుతో పాటు,ఎస్ సి కమ్యూనిటీ హాల్,మంజూరు చేయాలని ,గ్రామం లోని ఇళ్ళపై 11 కేవీ సబ్ స్టేషన్ వైర్లు పోతున్నందున వాటిని మార్చాలని ,విద్యుత్తు బ్రేకర్ మంజూరు చేయాలని కోరారు.నల్గొండ ఇన్చార్జి ఆర్డీవో శ్రీదేవి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, ఆర్ అండ్ బీ ఎస్ ఈ సత్యనారాయణ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు ,మాజీ జెడ్పీటిసి లక్ష్మయ్య, తిప్పర్తి మాజీ జెడ్పీటిసి పాశం రామ్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ ఎంపీపీ నారాయణరెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు ,ఇతర అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఘనంగా పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం

మొదటిపేజీ తరువాయి..

ప్రతి పోలీసు కుటుంబానికి తన సానుభూతిని తెలియజేశారు.పోలీసులు వారి జీవితాలను పణంగా పెట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తారని,పోలీస్ స్టేషన్ అంటే భయపెట్టే కేంద్రం కాదని, బాధలను తీర్చే కేంద్రమని మంత్రి అన్నారు.సమాజ శ్రేయస్సు కోసం ఎందరో పోలీసులు వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టారని జిల్లాలో సుమారు 15 మంది పోలీసులు అమరులైనారని వారి కుటుంబాలకు



తాను అండగా ఉంటానని అమరలైన పోలీసు కుటుంబాలకు సహాయం చేయడం విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి తగువిధంగా ఆదుకుంటామన్నారు.అంతేకాక కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అమరుల పోలీస్ కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంత్రి ప్రకటించారు.అంతేకాక వారి పిల్లల ఉన్నత చదువులకు,ఖర్చులకు సైతం అండగా ఉంటానని తెలిపారు.అమరులైన పోలీసుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు.సమాజంలో ప్రతి ఒక్కరు పోలీసులను గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ దేశ సేవలో ప్రజల రక్షణకై శాంతిబద్రతలు కాపాడడంలో ప్రాణాలర్పించిన పోలీసులను స్మరిస్తూ వారికి నివాళులర్పించి వారి కుటుంబాలకు అండగా ఉంటామని



తెలిపారు.శాంతి,భద్రతలను కాపాడటంలో అతి ముఖ్య పాత్ర పోషించేది పోలీస్ శాఖ అని, పరిపాలనలో పోలీసు వ్యవస్థ వెన్నెముక లాంటిదని అన్నారు. అభివృద్ధి పరిగెత్తాలంటే శాంతిభద్రతలు సవ్యంగా ఉండాలని చెప్పారు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు రక్షణ కల్పిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటు ప్రాణాలు కోల్పోతున్న పోలీసులు గొప్పవారని అన్నారు .పోలీస్ వీధి నిర్వహణ కత్తి మీద సాములాంటిదని సమాజం అమరులైన పోలీసుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేదని, వారి సేవలకు అందరూ రుణపడి ఉండాలని అన్నారు. నల్గొండ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ చేస్తున్న కృషికి తనవంతు సహకారం అందిస్తానన్నారు . జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా 214 మంది పోలీస్ లు చనిపోతే, తెలంగాణలో ఒకరు చనిపోయారని తెలిపారు. నల్గొండ జిల్లాలో 1991 నుండి 2024 వరకు 15 మంది పోలీసులు అమరులయ్యారని, ప్రాణాలు తెగించి పోరాడి ప్రాణాలు కాపాడే పోలీసులకు ఈ సందర్భంగా ఆయన వందనం సమర్పించి పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అదనపు ఎస్పీ రాములు నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పీటిసి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,డీఎస్పీలు ,పోలీసు అధికారులు, పోలీసు అధికారుల సంఘం నాయకులు ,ఇతర అధికారులు,ప్రజాప్రతినిధులు ,పోలీసు అమరవీరుల కుటుంబాల సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.విధి నిర్వహణలో అమరులైన 15 మంది పోలీసు కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా మంత్రి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు.

## ఎన్నికలలో పట్టుబడ్డ మద్యం సీసాలు ధ్వంసం : ఎస్సై చలిగంటి నరేష్

గరిడేపల్లి అక్టోబర్ 21(ప్రజా జ్యోతి): ఎన్నికలలో పట్టుబడ్డ మద్యం సీసాలు ధ్వంసం చేసినట్లు ఎస్సై చలిగంటి నరేష్ తెలిపారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ నందు జిల్లా ఎక్సైజ్ ఎస్పీ ఆదేశాల మేరకు హుజూర్ నగర్ ఎక్సైజ్ ఎస్ఐ వెన్నెల,మరియు పోలీస్ స్టేషన్ ఎస్ఐ చలికంటి నరేష్ మరియు వారి సిబ్బందితో గత అసెంబ్లీ,లోక్ సభ,ఎన్నికల్లో పట్టుబడి నాటుసార, మద్యాన్ని సీజ్ చేసిన ధ్వంసం



చేశారు.48 కేసులలో 185 లీటర్లు మద్యం,111 లీటర్లు నాటుసార ని ధ్వంసం చేశామన్నారు.

## 12 బెటాలియన్ పోలీస్ కుటుంబ సభ్యుల రాస్తారోకో

నల్గొండ, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)
12వ బెటాలియన్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కుటుంబ సభ్యులు సోమవారం చర్లపల్లి అన్నెపర్తి బెటాలియన్ ముందు నార్కట్పల్లి - అద్దంకి బైపాస్ పై సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ విధినిర్వ వాణలో అధికారులు కింది స్థాయి



ఉద్యోగులను ఒత్తిడి గురిచేస్తున్నారని ఈ సందర్భంగా ఆరోపించారు. కొత్తగా అమలులోకి వచ్చే రికార్డు పద్ధతిని ఉపసం వారించుకొని పని భారం 8గంటలకు తగ్గించాలని డిమాండ్ చేశారు. పారా మిలటరీగా చెప్తున్న ఈ వ్యవస్థలో సివిల్ ఆర్ గా ఫ్యామిలీ కన్వినెంట్గా 5సంవత్సరాలు ఫిక్స్డు పోస్టు ఇవ్వాలని అన్నారు. రూల్ కాల్ వ్యవస్థను సివిల్ ఆర్ మాదిరిగానే పెట్టి కామన్ మెస్ ను తీసివేయాలన్నారు.

## మల్లగూడెంలో పశువులకు టీకాలు

రాజాపేట, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):
పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాజపేటమండల పశువైద్య శాల సోమవారం మల్లగూడెం గ్రామంలో ఉచితంగా గేదెలలో,ఆవులకు, యెద్దకు) వాటి దూడలు( నాలుగు నేలల వయస్సు నుండి) పశు వులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో 132 ఆవులకు, 15 గేదలకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమములో మల్లగూడెం గ్రామ పశుపోషకులు రైతులు జి. అశోక్, పశువైద్య సహాయకులు, శ్రీకాంత్ , పాల ఉత్పత్తి దారుల సహకార సంగం చైర్మన్ బాలరాజు రెడ్డి పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

నడిగూడెం, అక్టోబర్ 20 ,ప్రజా జ్యోతి:
రైతు శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి అన్నారు.నడిగూడెం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ దళారుల బెడదను అరికట్టేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సంఖ్యలో కొనుగోలు కేంద్రాలను ముందస్తుగా ఏర్పాటు చేస్తుందని తెలిపారు. దళారుల చేతుల రైతులు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. వానాకాలం సీజన్ కావటం వలన. రైతులు ధాన్యాన్ని తీసుకు వచ్చేటప్పుడు తేమ శాతం లేకుండా చూడాలని అన్నారు. పలువురు రైతులు అదనంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతుల తమ ధాన్యాన్ని తీసుకు వచ్చేటప్పుడు చెత్తాచెదారం, తాలు గింజలు మట్టి పెల్లలు లేకుండా చూసుకోవాలని, ధాన్యాన్ని బాగా ఆరబెట్టుకొని తీసుకొని రావాలని సూచించారు. ఐకెపి కేంద్రాల్లో ధాన్యం తడవకుండా కావలసిన టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, పిఏసిఎస్ చైర్మన్ కొల్లు రామారావు, వ్యవసాయ అధికారి దేవ ప్రసాద్ మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంక రెడ్డి సీఈఓ కిరణ్ కుమార్ రెడ్డి ఏఈఓ లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు

### - మద్యానికి బానిస కావద్దు - సీఐ మన్మధ కుమార్

చౌటుప్పల్ అక్టోబర్ 21 ( ప్రజా జ్యోతి ) అనుమతి లేకుండా గ్రామాల్లో మద్యం విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని




చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ అన్నారు.సోమవారం సీఐ మన్మధ కుమార్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తాళ్లసింగరంలో మద్యపానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ మాట్లాడుతూ బెల్ట్ షాపు లో మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండల వ్యాప్తంగా బెల్ట్ షాపుల్లో అక్రమంగా మద్యం అమ్మకాలు జరిగిన పోలీస్ లకు మహిళలు సమాచారం ఇవ్వాలన్నారు. యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండలని మత్తు కు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ, ఎస్సై లక్ష్మణ్, మహిళా సంఘం అధ్యక్షురాలు బడిగే కవిత, దొనకొండ మంజుల, సుక్క సంగీత, సుజాత, బాలయ్య, నల్ల గణేష్ ఊదరి నరసింహ, దొనకొండ కృష్ణ, దొనకొండ నరసింహ, మట్టపల్ల శ్రీశైలం, సుక్క నరసింహ, మారయ్య,సుక్క కృష్ణ జనార్దన్, అంజయ్య, లక్ష్మయ్య, ఒలమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ అక్టోబర్ 21(ప్రజా జ్యోతి)
ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా




సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని,ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# పులిచింతల కు కొనసాగుతున్న వరద ప్రవాహం

### టార్గెట్ కి దగ్గర గా తెలంగాణ జెన్ కో
### భారీగా పెరిగిన వరద ప్రవాహం
### 7 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్న ప్రాజెక్టు అధికారులు

చింతలపాలెం అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి) :- రెండు రోజులుగా పులిచింతల ప్రాజెక్టులోకి వరద ఉధృతి కొనసాగుతుంది. నాగార్జున సాగర్ టెయిల్ పాండ్ నుండి గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తుండడంతో వరద ప్రవాహం కొనసాగుతుంది. గత నెల నుండి పులిచింతల కు వరద ప్రవాహం నిలకడగా కొనసాగుతుండడంతో తెలంగాణ జెన్ అధికారులు ఈ సంవత్సరం 200 మిలియన్ యూనిట్ల లక్ష్యానికి దగ్గరగా 180 మిలియన్ యూనిట్లు కు చేరుకున్నారు. సోమవారం సాయంత్రం ఏడు గంటల వరకు ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 42.67 టీఎంసీలు గా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులకు గాను ఇప్పటి వరకు నీటిమట్టం 172.96 అడుగులకు చేరింది. ఇన్ ఫ్లో 1,83,190 క్యూసెక్కు లు కాగా ఏడు గేట్లు 3 మీటర్లు ఎత్తి 1,67,190 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మొత్తం అవుట్ ఫ్లో 1,83,190 గా ఉంది. ప్రాజెక్టు ఎడమవైపున ఉన్న తెలంగాణ విద్యుత్ కేంద్రం నుండి విద్యుత్ ఉత్పాదన కొనసాగుతుంది. పులిచింతల విద్యుత్ కేంద్రం పూర్తి సామర్థ్యం 120 యూనిట్లు కాగా నాలుగు యూనిట్ల నుండి 100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని ఎస్ఈ దేశ్యా నాయక్ తెలిపారు. విద్యుత్ ఉత్పాదన కోసం 16,000 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నట్లు తెలిపారు.





## పిఆర్టియు సభ్యత్వం చేసిన నూతన ఉపాధ్యాయులు.

రాజాపేట అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)
పి. ఆర్. టి. యు. టి. ఎస్. రాజపేట మండల శాఖ ఆధ్వర్యంలో



డీఎస్సీ– 2024 లో మండలానికి వచ్చిన నూతన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సోమవారం సభ్యత్వం ఇచ్చి సంఘంలో చేర్పించుకున్నారు. ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పి. ఆర్. టి. యు. టి.ఎస్. జిల్లా శాఖ అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పరమేష్ , శశి కుమార్ , రాజపేట మండల శాఖ అధ్యక్షులు సంపతి సుబ్బరాజు , మండల ప్రధాన కార్యదర్శి గౌటే బాలరాజు , మండల బాధ్యులు పాత కోటి మధు , గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరం

రాజాపేట అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి )
రాజాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో మిషన్ భగీరథ డి. ఈ. అరుణ కుమారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. నాగవేణి, మండల పంచాయతీ అధికారి శఆవుల కిషన్, మిషన్ భగీరథ ఏ. ఈ. వెంకటరమణ గ్రామాల్లోని మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

## ఏబిసిడీఈలుగా ఉప వర్గీకరణ చేపట్టాలి

### బిసి కులాల ఫెడరేషన్ సమితి పార్లమెంట్ కన్వీనర్ దేవరకొండ నర్సింహా చారి

భువనగిరి అక్టోబర్ 21(ప్రజాజ్యోతి):
బి సి కులాలకు స్థానిక సంస్థ ల్లో బి సి రిజర్వేషన్ లు ఏ బి సి,డి,ఇ,లుగా ఉప వర్గీకరణ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్



కి,వినతి.అందజేసిన బీసీ సంఘం నాయకులు ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దేవరకొండ నర్సింహా చారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి ఒ నెంబర్ 18 ద్వారా చేపట్టే సమగ్ర కుల గణన లో బి సి కులాల కు స్థానిక సంస్థ లల్లో పంచాయతీ,మున్సిపాలిటీలలో బి సి రిజర్వేషన్ లు ఎ బి సీ డి ఇ లుగా ఉప వర్గీకరణ చేసి బి సి కులాలలోని, రిజర్వేషన్ లు ఖరారు చేయాలని ఈ విదంగా చేస్తే (130) నూట ముప్పై కి పైగా ఉన్న బి సి కులాల్లో నిరాధారణకు గురైన దాదాపు (120 )నూట ఇరవై కి పైగా కులాలకు స్థానిక సంస్థ ల్లో ప్రాతినిద్యం వహించే అవకాశం ఉంటుందని.విద్యఉద్యోగాలకు ఇచ్చిన,తరహాలోనే రాజకీయ ల్లో బి సి లకు ఎ బి సి డి ఇ ఉప వర్గీకరణ చేసి ప్రాతినిద్యం లేని కులాలకు సైతం రాజకీయ, ప్రజా ప్రతి నిధులు గా అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమం లో
ఎం.పి.టి.సి మచ్చ నర్సింహ గౌడ్,భువనగిరి అసెంబ్లీ కానుగంతి ప్రేమ్ కుమార్ కొత్వాల్ శ్రీనివాస్ మహేందర్ ఉప్పలయ్య,బస్వీ సాయి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ధర్నాను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు : కాంగ్రెస్ నాయకుడు మహేందర్

రాజాపేట అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)
రాజపేట మండల కేంద్రంలో ఆదివారం బి. ఆర్. ఎస్. చేసిన ధర్నా కార్యక్రమాన్ని చూసి నవ్వేస్తుందని, ప్రజలు నవ్వుకుంటున్నారని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్ అన్నారు. సోమవారం రాజపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో 40 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, కేసీఆర్ తెలంగాణ సెంటిమెంటుతో ప్రభుత్వం ఏర్పాటు చేసి ఎన్నో మాయలు మాటలు చెప్పి ఒక సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదని ఆయన అన్నారు. రైతులకు సబ్సిడీ పై విత్తనాలు ఇచ్చి వ్యవసాయ పని ముట్ల పైన అనేక సబ్సిడీలు ఇచ్చి వర్షాలు తక్కువ ఉన్న పరిస్థితు లో ఉచిత గడ్డి అందించి ఊరు బయట పశువులకు కొళాయిలు నిర్మించి రైతాంగాన్ని ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఉందన్నారు .
కల్లబొల్లి మాటలు చెప్పి మళ్ళొకసారి తెలంగాణ ప్రజలను అయోమయానికి గురిచేయాలని చూస్తున్న టిఆర్ఎస్ నాయకుల మోసపూరిత విదానల ను ప్రజలు గమనిస్తున్నారన్నారు. సాగునీరు తలాపున పెట్టుకొని మండలానికి తేలేని దుస్థితి దాపూరించి ఉండగా నియోజకవర్గానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సాగునీరు అందిస్తుంటే ప్రజలకు జరిగే మేలును చూసి ఓర్వలేక టిఆర్ఎస్ పార్టీ చెడగొట్టే వ్యవహారం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాకముందే ఆరు గ్యారెంటీలతో పాటు నిరుద్యోగ యువకులకు ప్రభుత్వ అనేక ఉద్యోగాలు ఇస్తుంటే టిఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోవడం లేదన్నారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు బుడిగే పెంటయ్య,జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి , నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఇంజ నరేష్ ,మండల నాయకులు నమిలే కేదారి గౌడ్, ఎక్స్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజ్, మండల్ మహిళా అధ్యక్షురాలు రేణుక, ఉపాధ్యక్షులు విజయలక్ష్మి ,టౌన్ అధ్యక్షుడు ఐరేని నవీన్ కుమార్, మండల ఓ బి సి అధ్యక్షుడు బొంత సుధాకర్ ,సీనియర్ నాయకులు చిన్ని సత్యనారాయణ ,కళ్లెం పాండు ,యాదగిరి సుభాష్ రెడ్డి ,పోచయ్య గ్రామ నాయకులు రాములు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్.

సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 21(ప్రజాజ్యోతి):
పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి త్యాగానికి సేవకు పోలీసులు ప్రతీక అని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర



వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా అమరవీరులను స్మరించుకుంటూ అనంతరం విలేకరులతో మాట్లాడారు.త్యాగానికి సేవకు పోలీసులు ప్రతీక అని అన్నారు.కె ఎస్ వ్యాస్ పరదేశి నాయుడు ఉమేష్ చంద్ర వంటి అధికారుల త్యాగాలు చిరస్మరయమన్నారు.ఉద్యోగ ఉపాధి కల్పనలో లా అండ్ ఆర్డర్ కీలకమని చెప్పారు.అలాంటి అతి ముఖ్యమైన లా అండ్ ఆర్డర్ ను పోలీసు వ్యవస్థ కాపాడుతుందని పంతంగి వీరస్వామి గౌడ్ చెప్పుకొచ్చారు.పోలీసు అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.వారు తమ కర్తవ్యాన్ని నిర్వహించడంతోపాటు సమాజానికి తోడ్పాటు అందించడంలో ముందు ఉంటారని అన్నారు.ఉగ్రవాదుల నుండి సంఘ విద్రోహ అరాచక అసాంఘిక శక్తుల నుండి దేశాన్ని కాపాడడంలో పోలీసు వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తుంది అన్నారు.విశ్రాంతి లేని జీవితం విరామం మెరుగని ఉద్యోగం పోలీస్ ఉద్యోగం అని అన్నారు.దేశాన్ని కాపాడడంలో వీర జవాన్లు కార్గిల్లో పోలీసుల పాత్ర కీలకం అన్నారు.ఈ మట్టిలో పుట్టిన బిడ్డల మనమందరం దేశ భద్రత కోసం రాజకీయ ఆర్థిక సమానత్వ స్వేచ్ఛ కోసం దేశంలో మహిళలపై దాడులు అత్యాచారాలు జరగకుండా అనుక్షణం అప్రమత్తులై విధి నిర్వహణలో వారి కుటుంబాలకు దూరంగా అహర్నిశలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే వారే పోలీసులని అని అన్నారు.సమాజంలో పోలీస్ వారి సేవలు మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్,రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కోశాధికారి పాల సైదులు,పట్టణ కార్యదర్శి పట్టేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తా: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

నడిగూడెం, అక్టోబర్ 21 ,ప్రజా జ్యోతి:
ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కృషి చేస్తానని కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తం పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మండల కేంద్రంలో 20 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన గ్రామపంచాయతీ పక్కా భవనాన%శీ%, 12 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనన్న అంగన్వాడి బిల్డింగ్ పక్కా భవనంనకు , బృందావన పురం గ్రామంలో 12 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనన్న అంగన్వాడి పక్క భవనంకు, రత్నవరం గ్రామంలో 12 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన అంగన్వాడి పక్క భవనంకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని, మండలంలోని వివిధ అంతర్గత రోడ్లు, పక్కా భవనాలకు సీసీ డ్రైనేజీలకు నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ ఎంఈఓ బి ఉపేందర్ రావ్, ఏఈ లావణ్య, ఎంపీఓ విజయ్ కుమారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజు,మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీనివాస్,రమేష్ ప్రసాద్,ఏపూరి సుధీర్ పుట్టా రమేష్, పగడాల ప్రభాకర్ రెడ్డి,గుర్రం నీలిమాగాంధీ, మొక్కా బిక్షపతి పగడాల ప్రభాకర్ రెడ్డి,సురేందర్ రెడ్డి, పందిరి వెంకటరెడ్డి,దున్నా శ్రీనివాస్ నాగిరెడ్డి లింగారెడ్డి రామిని విజయవర్ధన్ రెడ్డి,రేపాల పురుషోత్తం, శెట్టి సతీష్ కాసాని వెంకన్న గుజ్జా అంజి,పాతకోట్ల నాగేశ్వరరావు బొడ్డు గోవర్ధన్, సోమగాని రవి పల్లపు శ్రీను, గుండు లింగరాజు,దున్నా లింగయ్య,నాగారపు రాము, దున్నా రాజు కాసాని శివకృష్ణ పాటకోట్ల రాము శ్రీరాముల శ్రీను, మాతంగి మాధవరావు,ఖమ్మంపాటి శ్రీను, కంభంపాటి చైతన్య అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు..



## శతాబ్ది మాతృమూర్తికి సన్మానం
## 100 ఏండ్లు పూర్తిచేసుకున్న వృద్ధురాలు

చిలుకూరు అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని జేజే నగర్ కాలనీవాసి ముదిగొండ కనకమ్మ భర్త వీరయ్య 100 వసంతాలు పూర్తిచేసుకుని 101వ వసంతంలోకి





అడుగుపెట్టిన మాతృమూర్తికి సోమవారం కుటుంబ సభ్యులతో పాటు పలువురు సన్మానించారు. వృద్ధురాలికి ఆరుగురు కుమారులు ముదిగొండ సైదులు, హుస్సేన్, ఎర్రయ్య, ముత్తయ్య, సాలయ్య, చిరంజీవితోపాటు ఇద్దరు కుమార్తెలు అక్కమ్మ, కామేశ్వరి ల ఈ కుటుంబంలో మనవళ్లు, మనవరాళ్లు, ముని మనవళ్ళతో కలిపి 72 మంది ఉన్నట్లు తెలిపారు. కనకమ్మ నేటికి శారీరక పట్టుత్వంతో తన పనులను తానే స్వయంగా చేస్తూ పాటలు పాడుతూ పలువురిని ఆశ్చర్యపరుస్తుంది.

## మార్కెట్ డైరెక్టర్లను సన్మానించిన ఎంపీపీ భగవాన్ నాయక్

తిరుమలగిరి (సాగర్), అక్టోబర్ 21, (ప్రజాజ్యోతి): హాలియా, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా





నియమితులైన తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకతి సత్యనారాయణ లను సోమవారం తిరుమలగిరి సాగర్ తాజా మాజీ ఎంపీపీ ఆంగోత్ భగవాన్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మాల, శాలువతో సన్మానించారు. నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు వెంపటి శ్రీనివాస్, అంగోతు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు బియ్యం అందజేత

ఆలేరు, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి): ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆలేరు పట్టణం 12వ వార్డుకు చెందిన జానకిరామ్ (బుల్లబ్బాయి) అనారోగ్యంతో మరణించగా విషయము తెలుసుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, డిసిసిబి మాజీ చైర్మన్



గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహేంద్ర యువసేన జానకిరామ్ కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు ఆలేటి బాలకిషన్, దయ్యాల సంపత్, మాజీ వార్డు సభ్యులు జింకల రామకృష్ణ యాదవ్, పత్తి వెంకటేష్, సాంబయ్య, ఎండి గోరెమియ, బోడపట్ల రాజు, సుంకరి రఘు తదితరులున్నారు.

# నూతన స్టార్ బ్లాంకెట్ హాల్ ప్రారంభం.

### ప్రారంభించిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21(ప్రజాజ్యోతి): శుభ కార్యక్రమాలకు ఉపయోగంగా స్టార్ బ్లాంకెట్ హాల్ నిర్మాణం చేయడం అభినందనీయమని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్



రెడ్డి తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్స్ రోడ్ లో ఏర్పాటుచేసిన స్టార్ బ్లాంకెట్ హాల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు.గతంలో పెళ్లిళ్లకు మాత్రమే ఫంక్షన్ హాలు ఉపయోగించేవారని,నేడు ప్రతి చిన్న కార్యక్రమం సైతం ఫంక్షన్ హాల్లోని నిర్వహిస్తున్నారని తెలిపారు.సూర్యాపేట ఎంతో అభివృద్ధి చెందుతూ ఉండడంతో ఈ ఫంక్షన్ హాల్ ఎంతో గాను ఉపయోగపడతాయని తెలిపారు.పరిశుభ్రత పాటిస్తూ కస్టమర్ల మన్ననలు పొందుతూ దినదినాభివృద్ధిగా వ్యాపారం అభివృద్ధి చెందాలని తెలిపారు.బాంకెట్ హాల్ పేరుకు తగ్గట్టుగా స్టార్ల అభివృద్ధి చెందాలన్నారు.ఈ




కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి,చకిలం రాజేశ్వరరావు,కౌన్సిలర్ బైరు శైలేందర్,కుమ్మరి కుంట్ల రాజు,ఆలేటి మాణిక్యం,రావుల రాంబాబు,బ్లాంకెట్ హల్ యజమాని గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# డెక్కన్ సిమెంట్ ను మూసివేయాలి

### గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి మధు నాయక్

పాలక వీడు, అక్టోబర్ 21(ప్రజా జ్యోతి ): పాలకవీడు మండల పరిధిలో ఉన్నటువంటి డెక్కన్ సిమెంట్ ను వెంటనే మూసివేయాలని గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి మధు నాయక్ కోరారు. ఆయన మాట్లాడుతూ దక్కన్ సిమెంట్ సంస్థ స్థాపించి 34 సంవత్సరాలు అవుతున్న కూడా స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా స్థానిక ఏతరలకు ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నారు అని అదేవిధంగా కాంట్రాక్టర్లు ఉన్నవారికి తప్ప వేరే వాళ్లకు కొత్త వాళ్లకు కాంట్రాక్టర్లు ఇవ్వడం లేదని అన్నారు. గత రెండు సార్లు పబ్లిక్ ఇయర్ రింగ్ నిర్వహించి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ప్రజలకు మాయ మాటలు చెప్పి డెక్కన్ సిమెంట్ వారు మోసం చేశారని అన్నారు. రూల్స్ ప్రకారము స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు కల్పించాలన్నారు దక్కన్ సిమెంట్ ప్రక్కనే ఉన్నటువంటి కల్మెట్ తండకు ఎటువంటి ఉపాధి కల్పించకుండా మోసం చేస్తుందన్నారు. ఈ మోసాన్ని త్వరలో కార్యచరణ రూపొందిస్తామని స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్టు సంస్థ



వారు గ్రామాలలో సిసి రోడ్లు కాదు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని డెక్కన్ సిమెంట్ పెన్నా సిమెంట్ లో వచ్చే పొగ మంచు, వాయు ద్వారా చుట్టూ ప్రక్కల ప్రాంతాలైనటువంటి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అనారోగ్యానికి గురి అవుతున్నారని, దక్కన్ సిమెంట్ వారు గిరిజన రైతుల భూములను కబ్జా చేస్తున్నారని త్వరలో కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేస్తున్నట్లు తెలిపారు. వెంటనే డెక్కన్ సిమెంట్ సీజీఎం నాగమల్లేశ్వరరావు ఆ పదవికి రాజీనామా చేయాలని అన్నారు. స్థానిక వనరులను వాడుకుంటూ కంపెనీ దారులు లబ్ది పొందుతున్నారు తప్ప స్థానికులకు ఎటువంటి ప్రయోజనం లేదన్నారు.మీ రోడ్లు పనికి రానివి ఎందుకు అన్నారు. మీకు దమ్ముంటే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని అన్నారు. ఈ ఫ్యాక్టరీల వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఫ్యాక్టరీ నుంచి కాలుష్యం వల్ల అనేకమంది వ్యాధులకు గురవుతున్నారని,పంట పొలాలు నాశనం అవుతున్నాయని త్వరలో కాలుష్యం నియంత్రి మండల చైర్మన్ కు కలిసి వినతి పత్రం అందజేసినట్టు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లేనియెడల వెంటనే సంస్థ మూసివేయాలని ఆయన అన్నారు.

# పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్పులను విడుదల చేయాలి

### జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

ఆలేరు, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి): పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్ షిప్పులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు పట్టణంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరు సంవత్సరాలుగా 8000 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్పులను వెంటనే విడుదల చేయాలన్నారు. 12 నెలలుగా తమకు అదే చెల్లించడం లేదని రెసిడెన్షియల్ స్కూళ్లను మూసివేస్తున్నారని, విద్యా సంస్థలకు వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బయట వేచి ఉంటున్నారని, అధికారులు మాట్లాడుతున్న తాళం తీయడం లేదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పై ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు చింతల శివ, కాసుల నరేష్, ఎస్ఎఫ్ఐ మండల కమిటీ అధ్యక్షుడు కందుల నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు కాముని ప్రణయ్, సభ్యులు సాయిని కళ్యాణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
మంగళవారం, 22 అక్టోబర్ 2024

## మహా రుద్రాభిషేకం పనులకు అంకురార్పన పూజలు

హుజూర్ నగర్, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి): లోక కళ్యాణార్ధం హుజూర్ నగర్ పట్టణంలోని ఎన్ ఎస్ పి క్యాంపు ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో ఈ నెల 27 న నాగ సాదువులచే 8 అడుగుల మట్టితో (మృత్తిక) చేసిన శివలింగానికి మహా



రుద్రాభిషేకం పనులకు సోమవారం అంకురార్పణ పూజలు నిర్వహించారు. మహా రుద్రాభిషేకం నిర్వహణ కమిటీ సభ్యులు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మహా రుద్రాభిషేకం కార్యక్రమంలో హుజూర్ నగర్ ప్రజలంతా వారి బందువులను, ఆత్మీయులతో కలిసి పాల్గొనాలని, ఇటువంటి గొప్ప అవకాశాన్ని కళ్ళారా చూసి తరించాలని కోరారు. ఈ పూజ కార్యక్రమంలో మహా రుద్రాభిషేకం నిర్వహణ కమిటీ సభ్యులు గజ్జి ప్రభాకర్, పోలిశెట్టి నరసింహారావు , ఓరుగంటి నాగేశ్వరరావు, యడ్ల విజయ్, గుండా శ్రీనివాస్, బోనాల నారాయణరావు, పోలిశెట్టి వేంకటేశ్వర్లు, కీతా సుధాకర్, పల్లపు పుల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో కొల్లూరులో వడ్ల కొనుగోలు

ఆలేరు, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం వారికి మూడు రోజులలో



డబ్బులు వారి అకౌంట్లో పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి గాజుల దశరథ, గాజుల వెంకటేష్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నేడే సీపీఎం ధర్నా

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి)



వరి ధాన్యాన్ని మార్కెట్ యార్డులలో పోసి 20 రోజులకు పైగా కావస్తున్న మార్కెట్లో ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మంగళవారం రోజున సీపీఎం రైతుల ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సోమవారం రోజున పోచంపల్లి పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డును సందర్శిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ఇప్పటికే ధాన్యం తో పూర్తిగా నిండిపోయి మిగతా ధాన్యం లేకుండా మార్కెట్ యార్డులు పూర్తి అయినది. ఇప్పటికే పోసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని నేడు పోచంపల్లి పట్టణ కేంద్రంలో జరిగే ధర్నా కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మంచాల మధు రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో అనారోగ్యంతో మరణించిన వారికి బియ్యం అందజేత

ఆలేరు, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గంలో బిర్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాగుతున్న సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా తాను కొనసాగిస్తానని ఆలేరు మండలం సాయి గూడెం గ్రామానికి చెందిన బయ్య జ్ఞానేందర్ అన్నారు. సోమవారం సాయి గూడెం గ్రామానికి చెందిన గ్యార ఏలేనా మ-రణించగా వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఎం ఏ ఎజాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల మాస రమేష్, ఉపాధ్యక్షుడు గ్యార సురేష్, నాయకులు గజ్జల శేఖర్, బొడ్డు మల్లేష్, చింతకాయల శ్రీను, దంతూరి వెంకటేష్, గ్యార సంపత్, గడిపే యాదగిరి, ఆలేటి వెంకటేష్, గంగాధరి ఉపేందర్, బొడ్డు మల్లేష్, గోవిందు, మల్లేష్, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భీమ గాని సాయిరాం, ఉపాధ్యక్షుడు సంగీ అనిల్, బొడ్డు శివ, ఆలేటి సాగర్, బీద ని కరుణాకర్, వరప్రసాద్ తదితరులున్నారు.



## అనారోగ్యంతో మరణించిన పలువురికి బియ్యం అందజేసిన మాజీ ఎమ్మెల్యే

ఆలేరు, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి): ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆలేరు పట్టణానికి చెందిన పలు కుటుంబాలకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే



బూడిద బిక్షమయ్య గౌడ్ బియ్యం అందజేశారు. సోమవారం బిక్షం అన్న యువసేన ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఎండి గోరెమియ, ఎలుగల హరికృష్ణ ఆధ్వర్యంలో గరికపాటి జానకిరామ్, ఎండి గోరెమియ, జల్లి కొమరమ్మ, బొమ్మ ఉమా కుటుంబాలను పరామర్శించిన వారు మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ అందజేసిన 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్, మూడవ వార్డు కౌన్సిలర్ బేతి రాములు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సారాబు సంతోష్ కుమార్, బీజని మధు, దయ్యాల సంపత్, జింకల రామకృష్ణ, చిమ్మి శివమల్లు,, పట్టణ మహిళా అధ్యక్షురాలు సీసా మహేశ్వరి, మొరిగాడి సుజాత, సీసా రాజేష్, జూకంటి ఉప్పలయ్య, కటకం మల్లేష్, ఎండి మహమూద్, ఎండి ఫయాజ్, పల్లె మహేష్, అరిగే





చందు, బాసాని ప్రశాంత్, కటకం బాలరాజు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సి డిపార్ట్మెంట్ జిల్లా సెక్రెటరీగా బోగరి రామకృష్ణ

నల్గొండ అక్టోబర్ 21 ప్రజా జ్యోతి

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా సెక్రెటరీగా బోగారి రామకృష్ణను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా చైర్మన్ బోడ స్వామి తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకొని రామకృష్ణకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిసి ప్రెసిడెంట్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బాగోని రమేష్ గౌడ్, జిల్లా చైర్మన్ బోడ స్వామి మాజీ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎస్సీ డిపార్ట్మెంట్ అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు పెరిక హరిప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో ప్రతినిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం అడుగులు వేస్తూ పార్టీని బలోపేతం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కుడుతాల నాగరాజు, శ్రీనివాస,బాకీ శివ, యేసు,రంజిత్



,నవీన్,వంశీ యాదగిరి భరత్ అజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల సభ్యులకు పెరటి కోళ్ల పంపిణీ

ఆలేరు, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి): మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు



ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆలేరు మండలం కొలనుపాక, ఆలేరు మండల సమైక్య, సారాజిపేట గ్రామాలలో మహిళా సంఘ సభ్యులకు మహిళా శక్తి పథకంలో భాగంగా సంఘ సభ్యులకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంఘ సభ్యులకు ఉపాధి కల్పించేందుకు ఎన్నో స్కీం లను ప్రవేశపెట్టిందని, అందులో పెరటి కోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయం వస్తుందని, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఏపీఎం మీనా, సీసీ సరస్వతి, ఆయా గ్రామాలకు చెందిన వివోఏలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మరణించిన నిరుపేదకు కౌన్సిలర్ ఆర్థిక సాయం అందజేత



ఆలేరు, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణం సిల్క్ నగర్ కాలనీకి చెందిన దాసరి ఏసుమని అనారోగ్యంతో మరణించగా, సోమవారం వారి కుటుంబాన్ని ఆ వార్డు కౌన్సిలర్ సంగు భూపతి పరామర్శించారు. ఈ సందర్భంగా ఏసుమని అనారోగ్యంతో మ-రణించిన విషయాన్ని తెలుసుకున్న భూపతి వారి దయనీయ పరిస్థితికి ఆవేదన వ్యక్తం చేస్తూ తన వంతు సహాయంగా వారి కుటుంబ సభ్యులకు రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. అన్నివేళలా వారికి తన వంతు సహకారం ఉ ంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అంగిడి ఆంజనేయులు, ఆలేటి కిష్టయ్య, ఆల్ ఈటి శ్రీకాంత్, శ్యామ్ తదితరులున్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 21(ప్రజా జ్యోతి) జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 61 దరఖాస్తులను స్వీకరించారు. అందులో రెవిన్యూ శాఖ 42, జిల్లా పంచాయితీ అధికారి 5 మున్సిపాలిటీ





4,జిల్లా ఎంప్లాయ్ మెంట్ 3 డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ , మైనారిటీ, హౌసింగ్, చీఫ్ ప్లానింగ్ , ఎస్సి కార్పొరేషన్ , ఆర్.టీ.సి , సంక్షేమ శాఖ నుండి ఒక్కొక్కటి చొప్పున దరఖాస్తులు రావడం జరిగిందని అన్నారు . ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ జగన్నాథ రావు, జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగి రెడ్డి, సుపరింటెండెంట్ పార్థ సింహారెడ్డి ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### దేవాలయాల జోలికి వస్తే ఊరుకునేది లేదు

### వీహెచ్ పి,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ

కోదాడ టౌన్ అక్టోబర్21 (ప్రజాజ్యోతి) హిందువులు, హిందు దేవాలయాలపై దాడులను సహించేది లేదని పలువురు విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ లో



ముత్యాలమ్మ తల్లి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేసినందుకు నిరసనగా కోదాడ పట్టణంలో బిజెపి నాయకులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం రాజీవ్ చౌక్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. దేవాలయాలపై ఉద్దేశపూర్వకంగా దాడులు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.ఘటనకు సంబంధించి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు లాటి ఛార్జ్ చేయడం అమానుషమని లాటి ఛార్జ్ చేసిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.ఆలయంలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులతో పాటు హెూటల్లో శిక్షణ పొందుతున్న 150 మంది ఉగ్రవాదులను గుర్తించి శిక్షించాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగదళ్ రాష్ట్ర ఉ పాధ్యక్షులు కన్నబోయిన వెంకట్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు కారంగుల ఉపేందర్, పట్టణ అధ్యక్షులు బస్వోజు విజయ్, మండల అధ్యక్షులు రచ్చ సతీష్, ,బండారు వెంకటనారాయణ, అఖిల్, నవీన్, బిజెపి నాయకులు కనగల నారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, అక్కిరాజు యశ్వంత్, రాధాకృష్ణ, భాగ్యరాజ్,హెూంకర్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

ఆలేరు, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి): ఆలేరు ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఈ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలోని వైయస్సార్ గార్డెన్ లో ఆలేరు పట్టణ రెండవ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు ప్రాంతం నుండి వేలాది



మంది ఉపాధి నిమిత్తం హైదరాబాదు, వరంగల్ కు రోజువారి కూలీ పనికి వెళ్తూ జీవనం కొనసాగిస్తున్నారని, గత 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతం నుండి ఎన్నికైన ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎన్నికల సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపిస్తామని, యువతకు ఉపాధి కల్పిస్తామని వాగ్దానం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఈ ప్రాంత యువతకు పదేళ్ల కాలంలో ఎటువంటి ఉపాధి చూపించలేదని, గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారని, కార్యరూపం మాత్రం దాల్చలేదని అన్నారు. హైదరాబాద్ వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ గా ప్రకటించారని పరిశ్రమల స్థాపనకు ఎటువంటి ప్రోత్సాహకాలు ఇవ్వకపోవడంతో పారిశ్రామికవేత్తలు ముందుకు రావడంలేదని అన్నారు. దీంతో యువతీ యువకులు తప్పనిసరి పరిస్థితుల్లో హైదరాబాద్ కు ఉపాధి కోసం వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ కేంద్రమైన ఆలేరును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని చెప్పి ఇక్కడున్న అన్ని ప్రభుత్వ కార్యాలను తరలిస్తున్నారని, ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దుతామని, ఐసీయూ సేవలను అందుబాటులోకి తెస్తామని, అత్యవసర సేవలు లేక జాతీయ రహదారి ప్రమాదలో



గాయపడిన వారికి చికిత్స అందక చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల సాధన కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు, పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, మండల కార్యదర్శి ధూపాటి వెంకటేష్, మోట కొండూరు మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, పట్టణ నాయకులు మోరిగాడి రమేష్, గనగాని మల్లేశం, వడ్డేమాన్ బాలరాజు, మండల నాయకులు నల్ల మాస తులసయ్య, పిక్క గణేష్, చెన్న రాజేష్, బోనగిరి గణేష్, కాసుల నరేష్, వడ్డేమాన్ విప్లవ్, మాదాని నవీన్, ఎండి అమీర్, ఎండి మతి, ఎండి ఖలీల్, ఎండి అఖిల్, సాయిని కళ్యాణ్, కటకం సుదర్శన్, కోరుటూరి ఉపేందర్ తదితరులున్నారు.

## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

### మత్తుకు బానిసలై యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు

### – ఎస్సై భాస్కర్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 21( ప్రజాజ్యోతి ) యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్సై భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున పురపాలక కేంద్రంలో యువతకు మాదకద్రవ్యాలపై సైబర్ మోసాలపై 100 టైల్స్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ యువకులు తమ జీవితాలు బాగుపడాలన్నా నాశనం కావాలన్నా యవ్వనం దశే అన్నారు. విద్యార్థులు యువత బుద్ధిగా చదువుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటే వారి జీవితం బాగుపడు తుందన్నారు. ప్రభుత్వం మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై చేస్తున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దని, మాదక




ద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత అన్నారు. యువత డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం వల్ల దైనందిన విషయాలపై దృష్టి పెట్టకుండా క్రమేపీ ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారి, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం ప్రతీ ఒక్కరు గమనించాలన్నారు. విద్యార్థులు తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని, ఇప్పటి నుంచే తమ భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోవాలని సూచించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉ పాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు కష్టపడి చదువుకోవాలని, చెడు మార్గంలో వెళ్లొద్దని సూచించారు.

డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే ఎలాంటి వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా ట్రోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వెంకటేశం శ్రీనివాస్ రాజశేఖర్ శేఖర్ జగన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

దాన్యం, పత్తి కొనుగోలు తక్షణమే ప్రారంభించాలి

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్గొండ అక్టోబర్ 21( ప్రజా జ్యోతి)

మున్సిపల్ గ్రామ ప్రాంతాలలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో



ప్రజల వద్ద నుండి పీర్యాదులను స్వీకరించారు.అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజావాణి ఫిర్యాదులు జాప్యం లేకుండా పరిష్కరించాలని చెప్పారు.ఈ సోమవారం( 63 )ఫిర్యాదులు రాగా, సాధ్యమైనంతవరకు వాటిని జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను తన దగ్గరకు పిలిపించుకొని అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు.మరికొన్నిటి పరిష్కారంపై ఫిర్యాదుదారులకు స్పష్టతనిచ్చారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు , పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన చోట ధాన్యాన్ని, పత్తిని కొనుగోలు చేయటం వెంటనే ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు.సామాజిక, ఆర్థిక సర్వేకు ఎన్యుమరేటర్లను వెంటనే గుర్తించాలని ఆదేశించారు.ఈ అన్ని అంశాలపై మరోసారి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని, మండల ప్రత్యేక అధికారులు వారి మండలాలలో తనిఖీ నిర్వహించాలని చెప్పారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచంద్ర, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, జిల్లా అధికారులు ఉన్నారు.

## రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలి: సిపిఎం మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్

మఠంపల్లి అక్టోబర్ 21 ప్రజా జ్యోతి:

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్య వస్తువుల ధరలు తగ్గించాలని,రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని,రెండు లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్ కి మెమోరాండం



అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు,కార్యదర్శి మాలోతు బాలు, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

మఠంపల్లి అక్టోబర్ 21 ప్రజా జ్యోతి

ఈనెల 27 న నల్గొండలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగే ఉమ్మడి నల్లగొండ జిల్లా వాలీబాల్ పోటీలకు సూర్యాపేట జిల్లా తరఫున మఠంపల్లి మండలం బిల్యా నాయక్ తండా పాఠశాలకు చెందిన



విద్యార్థులు ఎంపికైనట్లు పిఈటి నరేష్ తెలిపారు. ఆదివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన అండర్ 14 పోటీలలో మఠంపల్లి మండలం బిల్యా నాయక్ తండా కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 9వ తరగతికి చెందిన అఖిల, జయ,8వ తరగతికి సంజయ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా పోటీలకు ఎంపిక అయ్యారు.పాఠశాల ప్రధానో పాధ్యాయులు నెల్లూరు రాము విద్యార్థుల్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పి.డి మసిముక్కు నరేష్ వేణుగోపాల్, రాజేష్,ఆదినారాయణ,రవీందర్ యరయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ మదన గోపాల కృష్ణ స్వామి వారికి నవ కలశ అభిషేకం

కన్నులపండుగగా జరిగిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరీషుడి నిత్య కళ్యాణ మహోత్సవం

వైభవోపేతంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 21(ప్రజా జ్యోతి)

శ్రీ క్రోధి నామ సంవత్సరం , దక్షిణాయణం, ఆశ్వీయుజ మాసం, కృష్ణ పక్షము, శరత్ ఋతువు.చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను ఘనంగా నిర్వహించారు.సుప్రభాత సేవ అనంతరం శ్రీ స్వామివారికి ముప్పది మూడు కోట్ల దేవతలు మరియు శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువై ఉన్న గౌప్రుష్ట దర్శనం చేయించారు.5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన కోసం ఆర్చక స్వాములు వేద మంత్రాలతో సువర్ణ బిందె తీర్థమును బంగారపుబావి నుండి తీసుకువచ్చారు. 7 గంటలకు జగదేక సార్వభౌముడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని వేయి నామాలతో స్తుతిస్తూ సహస్రనామార్చన సేవను విశేషముగా నిర్వహించారురోహిణి నక్షత్రం సందర్భంగా స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ మదన గోపాల కృష్ణ స్వామి వారికి నవ కలశ అభిషేకం నిర్వహించారు. స్వర్ణగిరి క్షేత్రంలో 10:30 కు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారిని నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీవారి వైభవోత్సవ మండపంలో అర్చక స్వాములు కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించి ఆనంద పరవశులైనారు.











స్వర్ణగిరి క్షేత్రంలో జరుగుతున్న నిత్యాన్న ప్రసాద వితరణలో భాగంగా శ్రీవారి అన్న ప్రసాద మండపంలో ఈరోజు సుమారు 3500 మందికి పైగా భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్ర దీపాల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

## పిడిఎస్యువిద్యార్థులు విప్లవ సమాజానికిపునాదులున్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్

నల్గొండ అక్టోబర్ 21( ప్రజా జ్యోతి)

పిడిఎస్యు విద్యార్థులు విప్లవ సమాజానికి పునాదులుఅని .డి.ఎస్.యూ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు కె.పర్వతాలు, సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్ లు అన్నారు.పి.డి.ఎస్.యూ 50




వసంతాల సందర్భంగా నల్లగొండలో పి.డి.ఎస్.యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇందూరు సాగర్ అధ్యక్షతన అర్ధ శతాబ్దోత్సవ సభ అంబెడ్కర్ భవన్ లో నిర్వహించారు.ఈ సభకు ముందుగా డి.ఈ. ఓ ఆఫీస్ నుండి ప్రకాశం బజార్ మీదుగా భారీగా విద్యార్థి ప్రదర్శన నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ 1974లో చారిత్రాత్మక అవసరంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆవిర్భవించింది అన్నారు. కమ్యూనిస్టులు ఆంధ్ర జన సంఘం లేకపోతే ఆంధ్ర మహాసభ లేదన్నారు. వారి ఉద్యమాల్ని పల్లెటూర్లలో ప్రజలను చైతన్య పరిచయాన్ని చెప్పారు.పిడిఎస్యులో ఉస్మానియా యూనివర్సిటీలో ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించి విద్యార్థి విప్లవాలకు అరుణ తారగా నిలిచిన కామ్రేడ్ జార్జి రెడ్డి ఆశయాలను సాధించాలన్నారు.విద్యార్థి అంటే కేవలం విద్యార్థి కాదని సమాజం మొత్తం విద్యార్థితో ముడిపడి ఉంటుందన్నారు. జిల్లా ప్రగతిశీల ప్రజాస్వామ్య భావజాలానికి పురుడు




పోసిందన్నారు.పి.డి.ఎస్.యూ మాజీ పూర్వ విద్యార్థి నాయకులు గూడూరు జానకి రాంరెడ్డి,చింతమల్ల గురూజీ,జ్వాల వెంకటేశ్వర్లు, వైద్యులు సత్యనారాయణ ,పి.డి.ఎస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబొయిన కిరణ్ లు మాట్లాడారు.ఈ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే సభను విద్యార్థులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సభలో పి.డి.ఎస్.యూ నాయకులు పుల్లూరు సింహాద్రి, భారత్, రాష్ట్ర నాయకులు చందర్ రావ్.పి.వై.ఎల్ జిల్లా కార్యదర్శి బి.వి చారి, రాష్ట్ర కోశాధికారి డి.రవి.జిల్లా అధ్యక్షుడు కొండేటి మురళి, వెంకట్, గుండు నగేష్, వెంకటేశ్వర్లు, అనిల్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి



## మూడేళ్ల తర్వాత టెస్టు జట్టులోకి వాషింగ్టన్ సుందర్

న్యూజిలాండ్‌తో బెంగళూరు టెస్ట్ మ్యాచ్‌లో ఓటమి తర్వాత, పవర్ ఫుల్ ఆల్ రౌండర్ భారత జట్టులో చేరాడు. వాషింగ్టన్ సుందర్‌కు రెండో, మూడో టెస్టు మ్యాచ్‌ల్లో టీమిండియాలో చోటు దక్కింది. పుణెలో జరగనున్న రెండో టెస్టు మ్యాచ్‌కి ముందు భారత జట్టులో చేరనున్నాడు. వాషింగ్టన్ సుందర్‌తో సహా ఎవరైనా డ్రాప్ అవుతారా లేదా అనేది వెల్లడించలేదు. టీమ్‌లో వాషింగ్టన్ సుందర్ చేరికపై మాత్రమే ఉన్నాయి. న్యూజిలాండ్‌తో జరిగిన బెంగళూరు టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చాలా పేలవంగా ఉండడంతో ఆ జట్టు ఓటమి పాలైంది. భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే ఆలౌటైంది. దీనికి సమాధానంగా న్యూజిలాండ్ తన తొలి ఇన్నింగ్స్‌లో 402 పరుగులకు ఆలౌటైంది. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 462 పరుగులు చేసినప్పటికీ న్యూజిలాండ్‌కు పెద్దగా లక్ష్యాన్ని అందుకోలేకపోయింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కారణంగా, కివీస్ జట్టు కేవలం 107 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే అందుకుంది. కివీస్ కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి ఈ లక్ష్యాన్ని చాలా సులభంగా సాధించారు. టీం ఇండియా ఓటమి తర్వాత ఇప్పుడు బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుని వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకుంది. వాషింగ్టన్ సుందర్ ఇంతకుముందు భారత్ తరపున టెస్టులు ఆడాడు. అతని ప్రదర్శన చాలా బాగుంది. అయితే, అతను 2021లో తన చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. చాలా కాలం తర్వాత టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చాడు. ఇప్పుడు వాషింగ్టన్ సుందర్ ప్లేయింగ్ ఎలెవన్ లో చోటు దక్కించుకుంటాడా లేదా అనేది చూడాలి. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఓటమి తర్వాత, భారత జట్టు ఖచ్చితంగా రెండో మ్యాచ్‌లో గెలిచి పునరాగమనం చేయాలని కోరుకుంటుంది. మరి రెండో టెస్ట్ ప్లేయింగ్ 11లో ఎవరిని పక్కన పెడతారు, ఎవరికి ఛాన్స్ ఇస్తారో చూడాలి.

## డబుల్ సెంచరీతో చెలరేగిన పుజారా..

భారత టెస్టు బ్యాట్స్‌మెన్ ఛతేశ్వర్ పుజారా టెస్టు జట్టుకు దూరమైనా అతని ప్రదర్శన ఏ మాత్రం తగ్గలేదు. తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాడు. తాజాగా.. ఆయన ఆడుతున్న రంజీ ట్రోఫీ 2024లో డబుల్ సెంచరీ సాధించాడు. పుజారా ప్రస్తుతం సౌరాష్ట్రకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఛత్తీస్‌గఢ్‌తో జరిగిన ఎలైట్ గ్రూప్ %ణ% మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో అతను అద్భుతంగా బ్యాటింగ్ చేసి డబుల్ సెంచరీ సాధించి జట్టు స్కోరును పెంచాడు. ఛత్తీస్‌గఢ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో పుజారా డబుల్ సెంచరీ సాధించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఇది అతనికి 18వ డబుల్ సెంచరీ. దీంతో.. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో పుజారా నాల్గవ స్థానానికి చేరుకున్నాడు. 17సార్లు డబుల్ సెంచరీలు చేసిన హెర్బర్ట్ సట్‌క్లిఫ్, మార్క్ రాంప్రకాష్‌లను వెనక్కి నెట్టాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన రికార్డు డాన్ బ్రాడ్‌మన్ పేరిట 37 సార్లు ఉంది. మరోవైపు.. ఈ ఇన్నింగ్స్‌తో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 27,000 పరుగుల మైలు రాయిని అందుకున్నాడు.

## అబ్దుల్ సమద్‌ను సన్‌రైజర్స్ పక్కనపెట్టాలని చూస్తోందా?

రిటైన్ లిస్ట్‌ను ప్రకటించడానికి ఫ్రాంచైజీలకు మరో పది రోజులు మాత్రమే గడువు. అక్టోబర్ 31వ తేదీలోపు అట్టిపెట్టుకునే ఆటగాళ్ల పూర్తి జాబితాను వెల్లడించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో రిటెన్షన్ లిస్ట్‌ను సిద్ధం చేయడంపై ఫ్రాంచైజీలన్నీ తీవ్రంగా పనిచేస్తున్నాయి. బీసీసీఐ ప్రకటించిన నిబంధనల ప్రకారం.. ఆరుగురు ప్లేయర్లను ఓ ఫ్రాంచైజీ రిటైన్ చేసుకునే వెసులుబాటు ఉంది. గరిష్టంగా అయిదుగురు క్యాప్డ్ ప్లేయర్లు, ఇద్దరు అన్‌క్యాప్డ్ ప్లేయర్లకు ఛాన్స్ కల్పించింది. అయితే రిటెన్షన్ పాలసీ ప్రకారం.. సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ రిటైన్ లిస్ట్‌ను దాదాపుగా సిద్ధం చేసింది. హెన్రిచ్ క్లాసెన్, ప్యాట్ కమిన్స్, అభిషేక్ శర్మలను తమ మొదటి మూడు ఎంపికలుగా ఎస్‌ఆర్‌హెచ్ సీఈవో కావ్య మారన్ ఖరారు చేసిందని సమాచారం.

ట్రావిస్ హెడ్, నితీశ్ కుమార్ రెడ్డిని కూడా రిటైన్ చేసుకోవాలని సన్‌రైజర్స్ మేనేజ్మెంట్ భావిస్తోంది. అయితే రిటైన్ జాబితాను ఖరారు చేస్తున్న వేళ.. సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ బ్యాటర్ అబ్దుల్ సమద్ రంజీ ట్రోఫీలో ఆల్‌టైమ్ రికార్డులు సాధిస్తున్నాడు. కటక్‌లో ఒడిస్సాతో జరిగిన మ్యాచ్‌లో సమద్ రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీతో కదం తొక్కాడు. మొదటి ఇన్నింగ్స్‌లో 117 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్సర్లతో 127 పరుగులు చేశాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో అజేయంగా 108 బంతుల్లో 108 పరుగులు సాధించాడు. 5 ఫోర్లు, 6 సిక్సర్లతో ఒడిస్సా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో ఓ రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో రెండు సెంచరీలు సాధించిన మొదటి జమ్ము కశ్మీర్ ప్లేయర్‌గా అబ్దుల్ సమద్ రికార్డు నెలకొల్పాడు. అంతేగాక ఓ రంజీ మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన మూడో భారత ప్లేయర్‌గా ఘనత సాధించాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 15 సిక్సర్లు బాదిన అబ్దుల్ సమద్ కంటే ముందు స్థానాల్లో తన్మయ్ అగర్వాల్ (26 సిక్సర్లు), రిషభ్ పంత్ (21) మాత్రమే ఉన్నారు. అయితే గత సీజన్‌లో నిరాశపరిచిన అబ్దుల్ సమద్‌ను సన్‌రైజర్స్ పక్కనపెట్టాలని స్పష్టంగా నిర్ణయించుకుంది. కానీ అతను సెంచరీలతో సత్తాచాటడంతో కావ్య మారన్ తిరిగి ఆలోచనలో పడింది. అన్‌క్యాపడ్ ప్లేయర్ కింద అతన్ని రూ.4 కోట్లకు తిరిగి రిటైన్ చేసుకోవాలని యోచిస్తోంది.



# అభివృద్ధి,సంక్షేమ పథకాల అధ్యయనానికి జిల్లా చక్కని వేదిక

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్గొండ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి)

అభివృద్ధి,సంక్షేమ పథకాల అధ్యయనానికి జిల్లా చక్కని వేదిక అని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అధ్యయనం నిమిత్తం డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించబడిన 21 మంది ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సర్వీసెస్ ప్రొబేషనరీ అధికారుల బృందం సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా వివరాలను తెలియజేస్తూ తెలంగాణలోనే నల్గొండ జిల్లా పెద్దదని 33 మండలాలు,4 రెవెన్యూ డివిజన్లతో ఏర్పాటైందని,జిల్లాలో వ్యవసాయం ప్రధాన జీవనాధారం అని, జిల్లాలో అన్ని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతున్నదని, వీటన్నిటిని అధ్యయనం చేసేందుకు మారుమూల గ్రామీణ ప్రాంతాలతో పాటు, మున్సిపల్ పట్టణ ప్రాంతాలు జిల్లాలో ఉన్నందున సెంట్రల్ సివిల్ సర్వీసెస్ ప్రొబేషనరీ అధికారుల బృందానికి ఇది చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు.వారం రోజులపాటు నిర్వహించనున్న ఈ అధ్యయనానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహాయ, సహకారాలను అందించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్,ఉద్యాన శాఖ అధికారి సాయిబాబాలు వ్యవసాయ, ఉద్యాన అంశాలకు సంబంధించిన విషయాలపై వివరించారు.కాగా ఈ అధికారుల బృందంలో ఐ ఏ ఎస్, ఐపీఎస్ ,పోస్టల్ తదితర అధికారులు సైతం ఉన్నారు. సర్వే అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి వారి అధ్యయనం అనుభవాలను వివరించనున్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, స్పెషల్ కలెక్టర్



నటరాజ్ ,జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ జి. కోటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ తదితరులు ఉన్నారు.

# పుణె టెస్టుకు తుదిజట్టులో మార్పులు

ప్రతికూలత పరిస్థితుల్లోనూ బంగ్లాదేశ్‌తో రెండో టెస్టు గెలిచిన జోరు, న్యూజిలాండ్‌పై మెరుగైన రికార్డుతో.. మూడు టెస్టుల సిరీస్‌ను ఘనంగా ఆరంభించాలని భారత్ ఉత్సాహంతో బరిలోకి దిగింది. కానీ బెంగళూరు టెస్టులో ఊహించని పరాభవం. టీమిండియాపై కివీస్ ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి, సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. అంతేగాక సొంతగడ్డపై పటిష్టమైన రోహిత్‌సేనను 46 పరుగులకే కుప్పకూల్చింది. అయితే టెస్టు సిరీస్‌ను నిలుపుకోవాలంటే గురువారం నుంచి ప్రారంభంకానున్న రెండో టెస్టులో భారత్ తప్పక సత్తాచాటాలి. కివీస్‌ను చిత్తు చేసి సిరీస్‌పై గురిపెట్టాలి. ఈ నేపథ్యంలో పుణె టెస్టుకు తుదిజట్టులో మార్పులు చేయాలని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గౌతమ్ గంభీర్ భావిస్తున్నారు. అంతేగాక స్పిన్ పిచ్‌తోనూ ప్రత్యర్థికి కళ్లెం వేయాలని వ్యూహాలు రచిస్తున్నారు. మెడనొప్పితో శుభ్‌మన్ గిల్ అందుబాటులో లేకపోవడంతో జట్టులోకి వచ్చిన సర్ఫరాజ్ బెంగళూరు టెస్టులో ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో డకౌటైనప్పటికీ రెండో ఇన్నింగ్స్‌లో 150 పరుగులు సాధించాడు. ఈ కీలక ఇన్నింగ్స్ తర్వాత సర్ఫరాజ్‌ను తుదిజట్టు నుంచి తప్పించలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో కేఎల్ రాహుల్‌ను తప్పించి సర్ఫరాజ్‌ను జట్టులో కొనసాగించాలని టీమిండియా మేనేజ్మెంట్ భావిస్తోంది. అయితే గిల్ పూర్తిగా కోలుకోకపోతే మాత్రం రాహుల్‌కు అవకాశం ఇవ్వనుంది. కాగా, బెంగళూరు టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో డకౌటైన రాహుల్ రెండో ఇన్నింగ్స్‌లో 12 పరుగులు చేశాడు. బ్యాటింగ్ ఆర్డర్‌ను మరింత బలోపేతం చేయడానికి కుల్‌దీప్ యాదవ్ స్థానంలో ఆల్‌రౌండర్‌ను తీసుకోవాలని భారత జట్టు యాజమాన్యం యోచిస్తోంది. ఈ నేపథ్యంలో అక్షర్ పటేల్ పుణె టెస్టులో తుదిజట్టులోకి రానున్నాడు. అక్షర్ బంతితో పాటు బ్యాటుతోనూ సత్తాచాటగలడు. అయితే తొలి టెస్టులో కుల్‌దీప్ మూడు వికెట్లు తీసినప్పటికీ ధారళంగా పరుగులు సమర్పించుకున్నాడు. కాగా, రిషభ్ పంత్‌కు విశ్రాంతి ఇవ్వాలని భావిస్తే ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు అందుకోనున్నాడు. రాహుల్‌కు గ్లవ్స్ అందించి వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకునే ప్లాన్-బీని కూడా గంభీర్-రోహిత్ కలిగి ఉన్నారు. మొదటి టెస్టు ఓటమి వాషింగ్టన్ సుందర్ జట్టుకు ఎంపికైన సంగతి తెలిసిందే. తుది జట్టు(అంచనా)

రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్/ధ్రువ్ జురెల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా.

న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌కు ఎంపికైన భారత జట్టు:

రోహిత్ శర్మ(కెప్టెన్), జస్‌ప్రీత్ బుమ్రా(వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, వాషింగ్టన్ సుందర్.

